# 4

## నాదాబు

# తప్పుడు మూలానికి నకలు

*మూల వాక్యము: 1 రాజులు 15:25-31*

తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏమి నేర్పించుతారో, వారి ముందు ఏలాటి మాదిరిని నిలుపుతారో సాధారణంగా వారి పిల్లలు అదే మాదిరిని అనుసరించేలా జీవితపు నేతను దేవుడు నేశాడు. వారి ముందు మనం దేవుని సువార్తనే నిలిపామో లేక ఈ లోకాన్ని సాతాను బోధనే వారి ముందు ఉంచామో; ఏదైనా ఈ విషయంలో సత్యమైయుంటుంది. వారు దేనితో బ్రతుకుతారో వారు దాన్ని అవలంభిస్తారు. తమ పిల్లలు తమవలె మారిపోతారనే గ్రహింపుతో భయముగలిగి తల్లిదండ్రులు వారి ఎదుట మసలుకోవలసి ఉంటుంది. మన యింటి సరిహద్దుల్లో ఏమి జరుగుతుందో దానికి శ్రేష్ఠమైన విషయ సూచిక మన పిల్లలే. పిల్లలను పెంచడంలోని నిజత్వం "తండ్రివలె కుమారుడు; తల్లివలె కుమార్తె ఉండడమైయుంది."

మనం ఏమి చెప్పుతామో, చేస్తామో వాటిని గాక మనం ఏమైయున్నామో దానిని వారు అనుసరిస్తారు. నన్ను నేను అడుగుకొనవలసిన ప్రశ్న జీవితపు కేంద్ర భాగానికి చేరుకుంటుంది: "ఎవరూ చూడలేని అంతరంగపు లోతులో, నిజంగా నేనేమైయున్నాను?" నేను ఈ ప్రశ్నకు జవాబు చెప్పుకున్నప్పుడు, "నేను ఏమి ఉత్పత్తి చేస్తున్నాను?" అనే మరో ప్రశ్నను అడిగి దానికి జవాబు చెప్పినట్టే అయ్యుంటుంది. దేవుడు విషయాలను రూపించినదాని ప్రకారం, ఎక్కువ భాగం, మనం వారి ముందు ఏమి పెట్టామో అదే వారు అయ్యే వీలుంటుంది.

బాధ్యతగల క్రైస్తవ జీవితాలను జీవించడానికి తమ పిల్లలను నడిపించేలా తమ ప్రభావాన్ని తల్లిదండ్రులు ఉపయోగించుకొనేలా దేవుడు వారికి అవకాశాన్ని దయచేశాడు (సామెతలు 22:6; ఎఫెసీయులకు 6:1, 2). ఇంట పిల్లలు ఎదుగుతుండగా వారికి ఉపదేశించే అనుకూల సమయాన్ని ప్రసాదించాడని దీని అర్థం. తరువాత అనేది బహు ఆలస్యమైయుండవచ్చు. వారి తలిదండ్రులు క్రీస్తునందు జీవించడం అనుదినం పిల్లలు చూస్తున్నప్పుడు, ఆయన వారి ఆలోచనలోను, జీవిత విధానంలోను భాగమై మిగిలిన జీవిత కాలమంతటిలోను నిలిచిపోవచ్చు.

దీనికి భిన్నమైనది కూడ నిజమైయుంటుంది: ఆత్మ సంబంధమైన అలక్ష్యంతోను, దుష్టత్వంతోను పిల్లలు అనుదినం జీవిస్తుంటే, వారి పరిసరము వారిని ఈ రూపులోనికి మల్చినదైయుంటుంది. తాను ఏ కుటుంబ జీవితానికి అలవరచబడ్డాడో ఆ హీనమైన

జీవితానికి పైగా ఒక బిడ్డ లేచి నిలువవచ్చు. మరియు తన చుట్టునున్న ఆత్మ సంబంధమైన స్థాయికి తక్కువగా కూడ అతడు దిగజారవచ్చు; అయితే ఎక్కువ శాతం తాను ఏమైయుండ నేర్పించబడ్డాడో ఆ రూపానికి అతడు మల్చబడతాడు.

దుర్మార్గుడు తనకు తండ్రియైయున్న బిడ్డ యొద్దకు మన హృదయాలు వెళ్లుతున్నాయి. ఆ బాలుడు రెండంతలుగా శపించబడ్డాడు. కేవలం తండ్రి మాత్రమే తనకు యివ్వగల సంతోషకరమైన బాల్య దినాల ఆత్మ సంబంధమైన పరిధి తన కుటుంబ జీవితంలో లేకపోయింది. వయస్సు వచ్చిన అతని జీవితం కష్టతరమౌతుంది. ఎందుకంటె నడిపింపు లేకుండ, జ్ఞాపకాలు లేకుండ, ప్రోత్సాహము లేకుండ, తండ్రి/బిడ్డల మంచి బాంధవ్యాలు లేకుండ తన ఎదుగుతున్న జీవితాన్ని కట్టుకోవలసి వస్తుంది. క్రైస్తవ తండ్రి లేని బాలుడు నిజంగా విషాదకరమైన దృశ్యమైయుంటాడు.

ఇశ్రాయేలు రెండవ రాజైన నాదాబు నాశనకరమైన అననుకూలతలను ఎదుర్కోవలసి ఉంది: మత సంబంధమైన పాపి అతని తండ్రియైయున్నాడు. ఒకడు తండ్రికంటె ఎక్కువవాడు కాకపోతే, అతడు తన తండ్రివలె ఉంటాడు విదితంగా అతడు అంతకు మించి ఉండడు. ఒకే వాక్యంలో చెప్పాలంటే అది నాదాబు కథ. అతని తండ్రియైన యరోబాము ఒక విషయం చేసినట్టు మనం చూచాం: అతడు ఇశ్రాయేలును పాపంలోనికి నడిపించాడు. నాదాబు కేవలం రెండు సంవత్సరాల్లోని భాగాలు మాత్రమే, అంటే క్రీ.పూ. 910నుండి 909వరకు (15:25) ఏలుబడి చేశాడు. యరోబాము యొక్క రాజ వంశానికి క్లుప్తమైన అతని ఏలుబడి చివరి పిల్ల మూలుగైయుంది. నాదాబు మరణంతో, యరోబాము యింటివారి ఏలుబడి అహీయా ప్రవచించినట్టే అంతరించింది (15:29).

నాదాబు అతని తండ్రికి వారసుడైనప్పుడు, దక్షిణ దేశపు రాజుగా ఆసా రెండవ సంవత్సరంలో ఉన్నాడు (15:25). నాదాబుకు ఏడు వచనాలే కేటాయించబడ్డాయి. అతనికి అవసరమైనవంతా అవే. అతని గూర్చి బహు ఎక్కువగా పరిశుద్ధాత్మ చెప్పగోరుకున్నాడు. అతని జీవితాన్ని గూర్చి యింకా వ్రాయగోరితే కాగితం సిరా వ్యర్థం చేయబడతాయి. అతడు తన తండ్రి అడుగుజాడలయందు నడిచాడు అనేదానికి మించి యింకా చెప్పేది ఏదీ ఉండదు. అది చాలినంతగా చెప్పినదైయుంటుంది; అది సమస్తాన్ని తెలుపుతుంది.

ప్రతి ఒక్కడు అసలై పుడతాడు, నకలై చస్తాడు అని ఒక వ్యక్తి అన్నాడు. ఎక్కువ మంది జీవితంలో పెందలకడనే నకలులుగా మారిపోతారు. వారు తమ తలిదండ్రుల నకలైయుంటారు. తలిదండ్రులు దైవభక్తులైయుంటే, అది నిజంగా మంచిది (లేక సరియైనది). వారు అలా కాకుంటే, అది బహు ఘోర విపత్కరమైయుంటుంది. పిల్లల్లో యిలాటి రూపు నిజమైయున్నట్టు, నాదాబు తన తండ్రివంటివాడయ్యాడు. అతని తండ్రి విస్తరించిన మానవ దోషమైనందున, నాదాబు తప్పుడు మూలానికి నకిలీయైయున్నాడు! మూలం చెడ్డదైనందున, నకలు కూడా చెడ్డదే అయ్యింది.

ఇది ఎంతటి నిజమో గమనించి, విలపించు!

## దేవుని పట్ల తన మనోభావంలో

మనోభావంలో, నాదాబు తన తండ్రి అడుగుజాడలలో నడిచినట్టు లేఖనం అంటుంది:

> అతడు యెహోవా దృష్టికి కీడుచేసి తన తండ్రి నడిచిన మార్గమందు నడిచి, అతడు దేనిచేత ఇశ్రాయేలువారు పాపము చేయుటకై కారకుడాయెనో ఆ పాపమును అనుసరించి ప్రవర్తించెను (15:26).

"అతడు దేనిచేత ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడాయెనో, ఆ పాపమును అనుసరించి ప్రవర్తించెను" అనే ప్రయోగం మార్పులతో ఉత్తర రాజ్యపు పంతొమ్మిది మంది రాజులను గూర్చి చెప్పబడింది.[1] ఆరాధనకు కేంద్రంగా బంగారు దూడను అది సూచిస్తుంది. నాదాబు ఈ ఆరాధనా విధానాన్ని నియమించినవాడు గాని అతడు దాన్ని కొనసాగించాడే గాని తొలిగించలేదు. తన చర్యలకు దేవుడు నాదాబును బాధ్యుడుగా ఎంచాడు. ఈ తప్పుడు ఆరాధనను తొలిగించడానికి అతనికి అధికారముంది. అయినా అతడు దాన్ని తొలిగించలేదు. ఈ తప్పు కేవలం నాదాబు చేసింది మాత్రమే కాదు. నాదాబు తరువాత వచ్చిన ప్రతి రాజువలన జరిగిందే. ఈ పాపాన్నిబట్టి దేవుడు వారిని ఎల్లప్పుడు గద్దిస్తునే ఉన్నాడు.

మన పిల్లలు మొదటిగా మన ద్వారా దేవుని చూడడం ఎంత ఉత్తమమైనదో తలిదండ్రులు గ్రహించడం అత్యవసరమైయుంది! తల్లి కరములలో మోయబడే బిడ్డ బైబిలును చదువలేదు సరిగదా, తనంతట తానే అప్పటిలో దేవునిగూర్చి తెలిసికొనను లేడు. చిన్న బిడ్డలు దేవుని చూడడానికి తలిదండ్రులు అద్దాలైయుండాలి. పిల్లలు చిన్న ప్రాయంలో దేవుని గూర్చి మనం ఏమి చెప్పుతూ చేస్తామో మన పిల్లలు దానిని అంగీకరిస్తారు. వారి మనస్సుల, హృదయాల గుండా మనం దేనిని చూడక ముందు, మన ద్వారా వారు దేవుని చూస్తారు.

తరువాత, తమకు తాముగా ఆలోచిస్తుండగా, దేవుని గూర్చి మన ద్వారా ఏమి చూచారో మనచే ఏమి నేర్పించబడ్డారో దానిని వారు తార్కికంగా ఆలోచింప నారంభిస్తారు. చివరికి (కడకు), వారి నిజ విశ్వాసాలు, వయస్సు వచ్చిన జీవితాలు వారి ఎదుట మనం ఎలా ప్రవర్తించామో ఆ తెర ద్వారా బయటికి వస్తుంది. మనయందున్నట్టు వారు ఏది చూచారో, మనం దేనిని చదివి ఆలోచించమని వారిని అడిగామో, వ్యక్తిగతంగా మనం వారికి ఏమి ఉపదేశించామో వాటిగుండా వెలుపలికి వస్తుంది. వారికి వారి సొంత మనస్సులుంటాయి, వారు తమ సొంత జీవితాలను జీవిస్తారు. అయితే, వారి జీవితాల్లో మొదటి పద్నాలుగునుండి పదహారు ఏండ్లవరకు వారి మనస్సులను, ఆత్మలను రూపు దిద్దడంలో మనం దేవునికి సహాయపడతాం.

ఫరో రాజ నగరిలో అతడు రాజ కుమారుడుగా పెంచబడినప్పటికి, మొదటి మూడో లేక ఎన్నో సంవత్సరాలవరకు మోషే తన సొంత తల్లిచే పెంచబడి బోధించబడ్డాడు (నిర్గమకాండము 2:8). మోషే పెద్దవాడయ్యేవరకు గల సంవత్సరాలలో యితర సందర్భాలలో వారు కలిసికొని ఉండియుంటారేమో. అతడు కావాలని కోరుకున్నట్టయితే, ఐగుప్తు బంగారము, గొప్పతనము, మెరుపు తనదైయుండేది. అతడు ఫరో అయ్యుండి

ఐగుప్తునంతటిని ఏలియుండేవాడే, కాని నలభై ఏండ్ల ప్రాయంలో, అతడు ఇశ్రాయేలీయుడై ఉండి ఇశ్రాయేలు జనాంగంతో శ్రమననుభవించ నిష్టపడ్డాడు (హెబ్రీయులకు 11:24–26). తన తల్లి బాల్యమందు తనకు యిచ్చిన ఉపదేశం దానికి హేతువైయుంటుంది. ఐగుప్తు యొక్క విద్య అంతా భీతి గొల్పేదిలా ఉన్నా – బాలుడుగా దేవుని గూర్చి మోషే నేర్చుకున్న పాఠాలను తుడిచివేయలేకపోయింది.

నాదాబు ఎదుట ఒక సింహాసనము, నడిపించవలసిన ఒక దేశముంది. అతనికి వయస్సు వచ్చింది. అతడు ఎలా జీవించాడు, అతడేమి చేశాడు, దేశాన్ని అతడు ఏ దిశగుండా తీసికొని పోయాడో దాన్ని చరిత్ర దాఖలు చేయనుంది. ఆ సమయంకొరకు అతడు ఎంతగా సిద్ధపడవలసియుందో? అతని సిద్ధపాటు పలు విధాలుగా అనేక మార్గాల గుండా వచ్చింది, కాని అతని ప్రాథమిక విద్య, యరోబాము అనే తన తండ్రి యొక్క ప్రొజెక్టర్ ద్వారా అనుదినము కన్పించే జీవితపు సినిమానుండి వచ్చింది. దేశాన్ని ఎలా నడిపించాలో అనే అతని ఆలోచన యరోబాముచే ఏర్పరచబడింది. నాదాబు దాన్ని వెంటాడాలా లేక మరొక మార్గానికి తిరగాలా? తాను యిచ్చిన జవాబును బైబిలు పాఠకులకు పరిశుద్ధాత్మ యిలా యిచ్చారు: “అతడు తన తండ్రి నడిచిన మార్గమున నడిచి ...” (15:26).

ఎక్కువ భూభాగము, పెద్ద సైన్యం పన్నుల భారంనుండి ఇశ్రాయేలువారికి స్వాతంత్ర్యం అవసరమనేదానికి మించి దేశము నీతి మార్గంలో నడిపింపబడడం ఎక్కువ అవసరమై ఉంది. నాదాబు ఆ అవసరతను చూడలేకపోయాడు. తన తండ్రి జీవితంచే అతడు అంధుడుగా చేయబడ్డాడు. జీవితం యొక్క ప్రధానాంశాలు యరోబాము తన ఎదుట ఉంచినవాటిచే రూపుదిద్దబడ్డాయి. గమ్యాన్ని అతడు ఎదుర్కోవలసి వచ్చినప్పుడు, తన తండ్రిని అనుకరిస్తూ అతడు నాశన మార్గాన్ని వెంటాడాడు.

## మానవుని పట్ల అతని చర్య

దాను, బేతేలు మరియు ఉన్నత స్థలాలకు సంబంధించి మతపరంగా నాదాబు ఏమి జరిగించాడో తెలియవస్తుంది, కాని అతని యితర కార్యములు చర్యలను గూర్చిన సంగతులేమి? అది ఒక శ్రద్ధగా యోచింపదగిన ప్రశ్నయైయుంది. ఇతర విషయాల్లో కూడ అతడు తన తండ్రినే వెంబడించినట్టు చెప్పవచ్చు. నాదాబు జీవితాన్ని గూర్చిన ఒక్క సంఘటన లేఖనాల్లో ప్రస్తావించబడింది. అతని చర్యలు ప్రస్తావనా యోగ్యములుగా కన్పించవు. అతని జీవితం ఆ విధంగానే కొనసాగింది. *G-o-o-d*లోనుండి *G-o-d* తొలిగించితే *0* (సున్న) మిగిలిపోతుంది. అతడు రాజేగాని లేక గుంటలు త్రవ్వేవాడే గాని, సాహుకారేగాని, లేక వంటవాడేగాని, ఆ మనిషి జీవితంలోనుండి నీతిని తొలిగించు, అతనిలో యింకా ఏమీ మిగిలియుండలేదు. యరోబాము కథ అదే, నాదాబు కథ కూడా అదే.

అతడు కొన్ని యుద్ధాలు జరిగించాడన్నదాన్ని మించి యరోబామును గూర్చి ఎక్కువ చెప్పబడలేదు (2 దినవృత్తాంతములు 13:19). యరోబామును గూర్చి మన దృష్టికి తేబడిన ప్రధానమైన వాస్తవమేమంటే, అతడు తన సొంత మతాన్ని స్థాపించాడు. అతని

కుమారుడు అతని అడుగుజాడలలో నడిచాడు. నాదాబు ఏలుబడిలో దాఖలు చేయబడిన కార్యము, అతడు గిబ్బెతోనును ముట్టడివేశాడు. అది దానుకు సంబంధించిన భూభాగం (15:28). అది లేవీయులకు చెందినదైనా, లేవీయులు దాన్ని విడిచిపెట్టి దక్షిణ దేశానికి వలసపోయారు. కాలక్రమంలో, గిబ్బెతోనును ఫిలిష్తీయులు ఆక్రమించుకున్నారు. దీనిని బట్టి నిజమైన దేవుని యాజకులు బంగారు దూడలనుగాని, నూతన ఆరాధనా స్థలాలను గాని అంగీకరించినవారు కారు. వారికి గత్యంతరం లేక దక్షిణ దేశానికి తరలిపోయారు. అక్కడ వారు దైవికమైన పద్ధతి ప్రకారం దేవుని ఆరాధించి సేవించారు. ఈ సమయానికి గిబ్బెతోను ఫిలిష్తీయుల వశంలో ఉంది. నాదాబు దాన్ని తీసికొన ప్రయత్నించాడు.

నాదాబు ఏలుబడి కొంచెమైనదిగాను ప్రాముఖ్యత లేనిదిగాను ఉండిపోయింది. అతడు దేశాన్ని తప్పుడు మార్గంలో నడిపించాడు. అతని పరిపాలన విశేషం లేనిదైయుంది. అతని పేరు దాదాపుగా మరువబడింది. అతని గూర్చి బైబిల్లో ఏమి చెప్పబడిందో కొద్దిమంది బైబిలు పండితులు గుర్తుంచుకుంటారు.

మనం చనిపోయినప్పుడు, మన బంధు జనుల మధ్య ఆ విషయాన్ని గూర్చి కొద్దిగా చర్చించబడుతుంది. త్వరలోనే వారి మధ్య కూడ బహు అరుదుగా ప్రస్తావించబడుతుంది. భూలోకంనుండి మనం కేవలం భౌతికంగా మాత్రమే గాకుండ - సంపూర్ణంగా మరువబడినవారమైయుంటాం. ఈలాటి గ్రహింపుకున్న ఒకే ఓదార్పు ఏమంటే, దైవ భక్తి గల జీవితం సత్క్రియలను చేస్తుంది. మనం గతించిపోయిన తరువాత కూడ అవి నిలిచియుంటాయి మన పేర్లు జ్ఞాపకాలను దాటి పని చేయడంలో అవి కొనసాగుతాయి (ప్రకటన 14:13). దేవుని చిత్తానికి వెలుపల జీవించే మానవ జీవితం మరువబడుతుంది. అతని జీవిత అనంతరం అతనికి మిగిలిపోయేది శాపమే గాని దీవెన కాదు.

## అంతంలో అతని హత్య

నాదాబు జీవితం ఎలా అంతరిస్తుంది? నిన్ను నీవు కట్టుకో. ఒకడు తన తండ్రివలె జీవించినట్టయితే, అతడు తన తండ్రివలె మరణించవచ్చు. మనం జీవించిన విధానాన్ని బట్టి మన సమాధి కార్యక్రమం ప్రసంగించబడుతుంది.

రాజుగా నాదాబు పనికిమాలినవాడు. మరియు త్వరలోనే అతని క్రిందివారు దాన్ని తీసికొన్నారు. నాదాబు యొక్క సైన్యాధిపతియైన బయెషా అతనికి విరోధంగా కుట్ర చేసి, హత్యచేసి, రాజ్యాన్ని వశపరచుకున్నాడు. యరోబాము యింటివారిలో ఎవడును సింహాసనముపై తన హక్కును చాటకుండుటకై, బయెషా యరోబాము యింటివారి నందరిని చంపాడు. ఈ విధంగా అహీయా యొక్క ప్రవచనం నెరవేర్చబడింది:

> తాను రాజు కాగానే ఇతడు యరోబాము సంతతి వారినందరిని హతము చేసెను; ఎవనినైన యరోబామునకు సజీవునిగా ఉండనియ్యక అందరిని నశింపజేసెను. తన సేవకుడైన షిలోనీయుడైన అహీయాద్వారా యెహోవా సెలవిచ్చిన ప్రకారముగా ఇది జరిగెను. తాను చేసిన పాపములచేత ఇశ్రాయేలువారు పాపము చేయుటకు కారకుడై యరోబాము ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు కోపము పుట్టింపగా ఈలాగున జరిగెను (15:29, 30).

యరోబాము యింటివారిని నశింపజేసే ఒక రాజును దేవుడు లేపుతాడని యరోబాము భార్యకు అహీయా ప్రవచన రూపంగా తెలిపాడు (14:12-16). ఆ ప్రవచనాన్ని దేవుడు బయెషా ద్వారా నెరవేర్చాడు.

అంతంలో యరోబాము తీర్పు తీర్చబడ్డాడు, దేవుడు అతని మొత్తాడు. చివరిలో నాదాబు తీర్పునొందాడు, బయెషా అతని చంపేలా దేవుడు అతనికి అనుమతి నిచ్చాడు. నకిలీ డబ్బు రూపంలో ఎల్లప్పుడు చెల్లించేలా దుష్టత్వం ఉంటుంది. దుష్టుని జీవితం విపత్కరమైనదైయుంటుంది, కాని మారుమనస్సులేని అతని మరణం ప్రళయమై ఉంటుంది!

1, 2 రాజులు (గ్రంథాల్లో) ఉన్న ఒక మనోహరమైన లక్షణం ఏమంటే, దేవుడు పరిశుద్ధాత్మ ద్వారా మనలను దృశ్యాల వెనుకకు తోడుకొనిపోయి, కొన్ని సంగతులు అలాగు ఎందుకు జరిగాయో తెలుపుతున్నాడు. మనకు చెప్పబడినట్టు, యరోబాము ఊరకనే చావలేదు; దేవుడు మరణాన్ని అతని మీదికి తెచ్చాడు. నాదాబు మరణం కేవలం హత్య కాదు; అతని జీవితం మీద అది దేవుని తీర్పైయుంది! నరుడు తన కండ్లతో భౌతికమైన సంఘటనను మాత్రమే చూడగలడు, కాని ఆ సంభవానికి వెనుక కరుణాహస్తము ఏదో యొకదాన్ని సాధించుతూ ఉండవచ్చు లేదా ఏదో యొక సంభవాన్ని జరుగనియ్యవచ్చు. ఈ లోకంలో మనం విశ్వాసంతో జీవించాలి. తనకు ఏది సరియని తోస్తుందో దేవుడు అలా ఆశీర్వదిస్తాడని మనం నమ్మవలసియుంటుంది. ఈ జీవిత కాలంలో మనం చూడలేనిదాన్ని లేదా గ్రహించలేని దానినంతటిని గ్రహించడానికి దేవుడు నిత్యత్వంలో గ్రహించడానికి మనకు అనుమతినిస్తాడేమో.

## ముగింపు

ఒక బలీయమైన ప్రతిపాదనను నాదాబు జీవితం మీద పెట్టవలసియుంటుంది: అతడు "తన తండ్రి నడిచిన మార్గమందు నడిచెను ..." (15:26). అతడు స్వతంత్రుడై ఉన్న నైతిక జీవి. అతడు మార్పు చెందియుండగలడు, వేరొక మార్గాన వెళ్లియుండగలడు, ఆత్మ సంబంధమైన నాయకుడై యుండగలిగేవాడే - కాని అతడు తన తండ్రిని వెంబడించాడు. అతడు తప్పుడు మూలానికి నకలైయున్నట్టు చరిత్ర తన వ్రేలితో వ్రాసింది.

ఒక సువార్తికుని కుమారుడు స్థానిక సంఘ సువార్తికుడైయున్న ఒక సంఘానికి ఇటీవల నేను వెళ్లాను. నేను తనతో ఉండిన కొద్ది సమయంలో ఆ యువకునికి చాల మంచి లక్షణాలున్నట్టు తెలియబడ్డాయి. అయితే అతనికి యివ్వదగిన మంచి శ్లాఘ్య వాక్యమేమంటే - "నీవు సరిగ్గా నీ తండ్రిలాగే ఉన్నావు" అనేది! అతని తండ్రి సువార్తికుడు అతడు కూడా సువార్తికుడయ్యాడు. తండ్రిలాగే కుమారుడు కూడా. "నేను క్రీస్తును పోలి నడుచుకున్నట్టు మీరును నన్నుపోలి నడుచుకొనుడి" అని పౌలు వ్రాశాడు (1 కొరింథీయులకు 11:1). నాదాబు విషయంలో, చెప్పదగిన హీనమైన నేరారోపణ, "అతడు కేవలం తన తండ్రిలాగే ఉన్నాడు అనేది!" ఈలాటి కామెంట్ (అభివర్ణన) అతని తండ్రి పరాజితుడయ్యాడు, అతడు కూడా పరాజితుడయ్యాడు (ఓడిపోయాడు) అని తెలుపుతోంది. మన బిడ్డలను గూర్చి మంచిగా చెప్పగలిగిందేమైనా ఉంటే, వారు

అచ్చంగా తమ తండ్రుల వంటివారై ఉన్నారు అనేదైయుండాలి. ఎందుకంటే, తండ్రులు బిడ్డలు యిరువురును విజేతలైయున్నారనే అర్థం!

**నేర్చుకొనవలసిన పాఠం:**
**తప్పుడు మూలానికి నీవు నకలైయుండవద్దు.**

సూచన

[1]టిబ్నీని కలుపుకుంటే ఉత్తర రాజ్యంలో ఇరువది రాజులున్నారు.